"బలీయసి

ఆ ఊళ్ళో ఉన్న కుటుంబా లన్నింటికన్నా శంకరయ్యకుటుంబం ఘనమైనదీ. మన్నన కెక్కినదీని. సంసారంలో సంతోషం జీవితంలో సంతృప్తి అనుభవిస్తున్న, శంకరయ్య ధన్యజీవిగా అభినందింపబడి స్థానికమైన పలుకుబడికూడా సంపాదించుకున్నాడు.

ఇటువంటి యోగదశలో రెండోకొడుకు సూర్యారావు బి. ఏ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యేడని టెలిగ్రాము అందిన ఆ రోజున, పెద్ద పండుగనాడు ఎంత సందడి, ఆనందం పంచుకుని ఆంధ్రప్రజ సంతసిస్తుందో, అంతకు రెట్టింపుగా శంకరయ్యకుటుంబం పండుగ చేసుకునారు. ఇంటి ఇల్లాలు సత్తెమ్మ సరేసరి; ఇల్లల్లా ఆవిడే. మాటమాటకోమా నవ్వే. అన్న వాక్యమంతా హాస్యధ్వనితమే. ఆ కుటుంబీకు లంతా జన్మత: కవులో పండితులో అన్నట్లున్నారు.

నిజానికి శంకరయ్య కుటుంబంలో ఎక్కువ చదువుకున్నవాళ్ళెవరూ లేరు. అందులో శంకరయ్య పూర్తిగా అసంస్కారి. పూర్వులు సంపాదించి పెట్టిన ఆస్తిని ఆసరాగాచేసుకుని, పెద్దవాడయ్యాడు. అంతమాత్రంచేత వ్యవహారజ్ఞానం లేని వెంగళాయి కాడు. బాగా చదువుకున్నా, ఆస్తిపాస్తులని భ్రష్టాకారంచేసిన మనుష్యులు ఎంతమంది లేరు ! శంకరయ్య చదువుకోక పోయినా, తన ఆస్తిని వృద్ధిపరచేడనే అంటారు. అటువంటి కుటుంబంలో ఆంగ్లవిద్య నభ్యసించి ప్రథమశ్రేణిలో పట్టభద్రుడైన కొడుకు వంశానికి పేరుప్రఖ్యాతులు సమకూర్చడానికే పుట్టేడనుకున్నా రందరూ. విందులూ, వీవనలూ అన్నీ సమాప్తిచేసుకుని తీరుబాటుగా వీధిఅరుగుమీద కూచుని శంకరయ్య, భార్య సత్తెమ్మ, కుమార్తె సీత, సూర్యారావు ఇంకా కావలసిన బంధువులు అందరూ కలిసి తాంబూలాలు వేసుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

వెన్నెల పుచ్చపువ్వులా విరియపూసింది. కొంచెం దూరంలో ఉన్న మర్రిచెట్టు ఇంకొకప్పుడైతే జుట్టు విరగబోసుకున్న దెయ్యంలా అగుపించేదేమోకాని, ఆ సంతోష సమయంలో నిండుమోముతో శాంతంగా కూర్చున్న మహా

కేవలమీశ్వరాజ్ఞా"

లక్ష్మిలా అగుపించింది ఆ బృందానికి. వాళ్ళు మాట్లాడుకుంటున్న విషయాలు ఏవిధంగానైనా అతక్కపోయినా ఆనంద హృదయాల్ని స్పష్టీకరిస్తున్నాయి.

"ఏమే ! రామం ఇంకా రాలేదూ ?" అంటూ మాటల మధ్యలో శంకరయ్య భార్య నడిగేడు.

"మీరేకదండీ వాణ్ణి బంగారంపేట పంపించేరు. ఏపనికోసరం పంపించేరో అది సాధించుకునే వస్తాడుగాని ఉత్తచేతుల్తో రాడుగా" అంది సత్తెమ్మ. రామం శంకరయ్య పెద్ద కొడుకు. ఆ ఊళ్ళోనే అవకాశంఉన్న ఎనిమిదో క్లాసువరకూ చదివి, తర్వాత హైయర్ ట్రయినింగు పేసయి తను చదువుకున్న స్కూల్లోనే మేష్టరుగా ప్రవేశించాడు. తండ్రికి సాయంగా ఉంటూ వ్యవహారాలన్నీ చూస్తూ చేతనైనంత వోపికతోనూ, శ్రద్ధతోనూ కుటుంబానికి సహకారమిస్తాడు.

"ఆ! వాడు వెళ్ళడం సాపుకూలపర్చుకుని రావడం. కల్ల ! అసమర్ధుడితో పన్లు చెయ్యమని ఎవళ్ళు చెప్తారు ? నావంటి మరో అజ్ఞానికాక" అంటూ శంకరయ్య విసుక్కున్నాడు. ఇలా విసుక్కోవడం మాటమాటకీ చులకనచేస్తూ ఉండడం శంకరయ్యకలవాటే.

"మీరు మరీ అంటారండీ. ఎండనక, వాననక పనిచేసేవాణ్ణి అసమర్ధుడిగానూ, ఎక్కడికీ కదలకుండా కూర్చున్న మనం పెద్ద మొనగాళ్ళం అంటూ మాట్లాడుతున్నారు. అదేదో సామెత చెప్పినట్లుంది. వడ్డించేవాడికన్నా, పురమాయించేవాడు ముం దలిసిపోతాడట !" అంటూ సత్తెమ్మ రామాన్ని సమర్థిస్తూ చెప్పింది. కాని, ఆవిడ మనస్సులోనూ రామం సూర్యారావుకన్నా తెలివైనవాడు కాదు అన్న అభిప్రాయం లేకపోలేదు. తనకు ఇద్దరూ కొడుకులే. ఇద్దరినీ ఒకేలా పెంచి పెద్దచేసింది. పరిస్థితుల అనవకాశం వల్లనో, ఆ సమయానికున్న అభిప్రాయ ప్రభావంవల్లనో రామం, చదువు మానుకో వలసివచ్చి తండ్రి వ్యవహారాలు చూస్తున్నాడు. సూర్యం పై చదువులు చదువుతున్నాడు.

"సరి సర్లే, వాడిమాటలా ఉంచు" అంటూ

అక్కడే కూర్చున్న సూర్యారావుతో "ఏరా సూర్యం ! ఇకముం దేం చేయతలంచుకున్నావు. నాతోకూడా కొంచెం చెప్పు నీ మనసులోని కలలు. నీ కోరికలు తీర్చడానికి నేను తగుబడి కావాలిగా !" అంటూ శంకరయ్య అడిగేడు.

"నా ఇష్టం ఏముంది. మీ రెలా చేస్తే అలాగే."

"ఈ నంగిమాటలు మాని నీ మనసులోని అభిప్రాయాన్ని చెప్పరా. ఇప్పుడే చెప్పకుంటే తర్వాత దుఃఖపడి ప్రయోజనం లేదు."

"ఎం. ఏ. చదవాలనుంది."

"అబ్బో ! ఎం. ఏ. నే. ఇప్పటికే నేను పెట్టుబడిపెట్టలేక కుటుంబ ఖర్చు భరించలేక ఈ సంసారాన్ని ఈదలేకపోతూవుంటే, ఇంకా నువ్వు పెద్దచదువులకి పోతానంటే నా శక్యమా అని."

"మరి బి. ఎ. పేసయితే ప్రయోజనం ఏం లేదు కదండీ !"

"ఎందుకు లేదా ? సుబ్బిగాడికొడుకు 'ఎఫ్ఫే' పేసయే ఇప్పుడు పెద్దహోదాలో ఉద్యోగం చెయ్యడంలేదూ ? మరి నీచదువు అంతకన్నా ఎక్కువేగా ?"

"చదువుకీ ఉద్యోగానికీ లంకె వెయ్యకూడదు. నాకన్న ఎక్కువ చదువుకున్నవాళ్ళకూడా, అదృష్టం కలిసిరాక, చిన్నచిన్న ఉద్యోగాలలో పొట్ట పోషించుకుంటున్నారు నాన్నగారూ ! మనకి భగవంతుడు ఆ బాధ ఇవ్వలేదుకాబట్టి, ఇంకా చదువుతానని అంటున్నాను."

"అదేమోనుస్మీ ! ఈ ఇంగ్లీషు చదువుల్లో ఉన్న లోతుపాతులు నాకేం తెలుస్తాయిలే ! ఇదుగో చూడూ ! ఒక ముఖ్యమైన విషయం చెప్దామనుకున్నాను. ఇప్పుడు సమయం వచ్చింది. విను. నువ్వు బాగా జ్ఞానవంతుడవయ్యావు. స్వంత ఆలోచనలు, స్వతంత్రంగా బతకాలన్న కోరికలూ చదువుకొన్న నీకుకాక నాకున్నూ రామంగాడికీ ఉంటాయనుకోవడం పొరబాటు. నీ కా పైచదువులపై అభిలాష ఉంది. కాబట్టి నీ చదువుకి నే నాటంకం రాకూడదు. అది ఒక విషయం. రెండవది. నువ్వు చూస్తున్నావుగా పెద్దమనిషై నాలుగేళ్ళయినా పెళ్ళికాని నీ చెల్లెల్ని. దాని విషయంలో నే పడుతూన్న బాధ నీకు తెలియదనికాదు. కాని, అన్ని విషయాలూ స్పష్టంగా అనుకున్నప్పుడు, దాని పెళ్ళివిషయం కూడా చాలా ముఖ్యం అని అనాలికదా ! తండ్రినైన నాబాధ్యత తీర్చాలికదూ ! అంచేత, ఇవన్నీ ఆలోచించి ముందూ వెనకా జాగ్రత్తగా పరిశీలించి, నే నొక నిశ్చయాని కొచ్చేను" అని శంకరయ్య తన ఉపన్యాసధోరణికి కొంత విశ్రాంతి విచ్చేడు.

వీధిలో వ్యవహారం చూసుకుని రామం ఇల్లు చేరుకున్నా డదేసమయంలో. తాత్కాలికంగా తన సంభాషణకు విరామం ఇచ్చిన శంకరయ్య రామాన్ని చూసి, "ఏం రా ! రామం ! ఇంత రాత్రయిందేం రావడం ?" అనడిగేడు. అలసినట్లున్నాడు రామం. సమాధానం చెప్ప వీలుచేసుకోవడానికని ఒక నిట్టూర్పుతీసి "పని తెముల్చుకుని బయలుదేరే టప్పటికి మనూరు బస్సులన్నీ వచ్చేసేయి.

> హీనంగా చూస్తే సహించలేక పెద్ద కొడుకురామం, కేవలం డబ్బు కక్కుర్తితో కామేశ్వరికి ద్రోహం చేయలేక రెండోవాడు సూర్యారావు ఇల్లువిడిచి పోయారు. కూతురు సీత అనాకారి కావడంచేత పెళ్ళాడడానికి ఎవరూ ఒప్పుకోలేదు. భార్య సత్తెమ్మ కొడుకులమీద బెంగతో మంచమెక్కింది.
>
> శంకరయ్య చచ్చిన పాము. ఇంకా ఏమిచేద్దామని వచ్చాడు నరసింహం?
>
> కాని చివరకు జరిగిందేమిటి? తెలియనీ కేవలమీశ్వరేచ్ఛ...

మరి గత్యంతరంలేక నడుచుకొనొచ్చేను" అన్నాడు రామం.

"ఏమయిందయితే వ్యవహారం !"

"అయిందీ అని చెప్పలేను. అవలేదూ అని చెప్పలేను. ఇవ్వవలసిన ఐదువందల చిల్లర అసలు మొత్తానికి వందన్నర నగదిచ్చి బాకీ రెండు మాసములతర్వాత ఇస్తానని ముక్క రాసిచ్చేడు. ఇదుగో ఆ సొమ్ము, ఆ నోటు" అంటూ ఆఫీసరుముందు పెద్ద గుమాస్తా వల్లెవేసినట్లు విషయం సంగ్రహంగా చెప్పేడు.

"పని పొంతం పూర్తిచేసుకుని రాలేకపోయావా. మిగిలినసొమ్ము కూడా యిస్తేనే గాని కదలనని భీష్మించుకుని కూర్చోవలసింది. ఏమిటో అప్రయోజకుడి వయ్యావు నువ్వు."

"లేదు మొర్రోమని వాడు ఏడుస్తూఉంటే, అక్కడ భీష్మించుకు కూర్చుంటే లాభం ఏమిటి ?

"ఇక్కడేం లాభాలు ముంచుకు పోతున్నాయని కొట్టుకొచ్చేవు."

"రాత్రయిపోయిందని."

"రాత్రయిపోయింది ! రాత్రి ! కొర్నాకూచుని తినేవాళ్ళకు ఇంటి వ్యవహారాలు కొంచెం చూడమని చెప్తే తప్పుకాదూ ! "

"తప్పూ, రైటూ అని కాదు. రాత్రయింది. ఇంటికొచ్చేను."

"మళ్ళా అదే అంటాడు" అని తనలోతాను "అప్రయోజకపు వెధవ !" అని గొణుక్కున్నాడు.

రామం మనస్సు చాల గాయపడింది. ఏదో ఒంటరిగా ఉన్నప్పుడు చీవాట్లుపెడితే సహించేవాడు. అందరూ అరుగుమీద ఉండగా, తన్నొకణ్ణే వేలుపెట్టి నిందించడం, శ్రమపడినా ఫలితం దక్కకపోవడం, ఈ రెండు బాధలవలన, కళ్ళలో నీళ్ళు తిరిగేయేమో అనికూడ భావించాలి. 'ఈ మాటల కేమిటి లోపల కెళ్ళి భోంచెయ్యి' అండానికి కూడ ఎవ్వరికీ స్ఫురించలేదు. ఆ వాతావరణం అటువంటిది. సత్తెమ్మ అక్కడే ఉన్నా, ఆదేంకర్మమో ఉపేక్షగా ఊరుకుంది. బహుశా సూర్యారావు పట్టభద్రుడవడంవలన కలిగిన ఆనందం, కష్టజీవులనీ, శ్రమజీవులనీ తలంచడానికి తావిచ్చింది కాదు కాబోలు. అలాంటప్పుడు అసలే చిన్నచూపులో ఇరుక్కున్న రామాన్ని తలంచగల్గిందెవరు. ఇంట్లోకెళ్ళడానికి రామం కదిలేడు. అప్పటికి చెప్పింది సత్తెమ్మ, భోంచేసిం తర్వాత మాట్లాడుకోవచ్చుని. ఈలోగా రామం వెళ్ళిపోవడాన్ని, ఆమెమాటలు గాలిలో కలిసిపోయాయి.

శంకరయ్య పేలవంగా నవ్వుతూ సూర్యారావు వైపు దృష్టిసారించేడు.

"మధ్యలో మాట లాగిపోయాయి. ఇటు వినురా సూర్యం ! విన్నతర్వాత జాగ్రత్తగా ఆలోచించుకొని నీ నిశ్చయం చెప్పు" అంటూ ఉపోద్ఘాతంగానే ఇంకా సాగదీస్తున్న రాగాల్గా చెప్తున్నాడు. ఇటూ అటూ తేల్చకుండా మాట్లాడడం శంకరయ్యకలవాటే, అయినా, ఏం చెప్తాడో అన్న కుతూహలం సూర్యాన్ని కలవరపెట్టసాగింది.

"మన వెంకటశాస్త్రి లేడూ ! ఎవ్వాకేటు. ఆయన తనకూతురిని నీకిచ్చి సమస్తమైన లాంఛనాలూ, మర్యాదలూ జరిపించి పెద్ద హోదాలో పెళ్ళిచేస్తానని కబురుపేట్టేడు. నువ్వాసంబంధానికి అంగీకరిస్తే నీ పెద్దచదువుకి కావలసిన డబ్బూ వస్తుంది. నీ చెల్లెలు పెళ్ళికి కావలసిన పెట్టుబడీ వస్తుంది. లేదు కాదన్నావూ, నీ చదువు సాగడం కష్టం. అంటూ ముగించేడు.

సూర్యారావుకి నడ్డి విరిగినంతపనైంది. పైచదువూ, చెల్లెలిపెండ్లీ, తన వివాహంతో ముడికట్టబడినవని తెలుసుకుని చాల మధనపడ్డాడు. ఒకప్పుడు కన్యాశుల్కంతో కొడుకు పెండ్లి జరిపించిన తండ్రులుంటే, ఇప్పుడు వరకట్నంపేరిట డబ్బు గుంజి, కావలసిన స్వార్థాలు తీర్చుకుంటారన్నమాట, అని విచారించేడు. ఆశయాలూ, ఆదర్శాలూ శంకరయ్యదృష్టిలో చేతకానివాడి మాటలు. అతనిదృష్టిలో ధనసంపాదనకై చేయవలసిన ఏపనైనా సరే, వ్యవహారం క్రిందనే లెఖ్క. మొహమాటంలేనిమనిషి. తన చదువు బి. ఏ. వరకూ సాగేటట్లు చెయ్యడం కూడా ఒక వ్యాపారలక్షణమే నన్నమాట. ఇంతకూ శంకరయ్య సూర్యం విషయంలో ఏమాత్రం ఖర్చుచేసేడు. చేదోడుకు వాదోడు అన్నట్లు రామం ప్రతినెలా పంపే సొమ్ము

కాక అప్పుడప్పుడు పంపించే పదీ పాతికే కదూ. న్యాయవాలోచిస్తే రామంవే సూర్యం చదువుకై సహాయం చేస్తూన్నది. జీతం అందగానే ప్రతీనెలా పంపడం, తన ఖర్చులకోసరం తండ్రి మీద ఆధారపడడం—అదీ రామంపని. సూర్యారావుకి జారివేసింది తన అన్నయ్యని తలంచుకున్నకొలదీ. ఆ మాటే అంటే శంకరయ్య మండిపడతాడు. శంకరయ్యే డబ్బు పంపవలసి వస్తే తన చదువు సాగేదేనా ? ఇప్పుడు మరొక లంకె. ఏమిటంటే వెంకటశాస్త్రి కూతురిని పెండ్లాడి ఆ కట్నపుధనంతో తన చదువూ చెల్లెలు పెళ్ళీ కూడా కానివ్వడం. తాను కామేశ్వరికి మాటిచ్చేడే. నిలువెత్తు ధనంపోసినా ఆసంబంధ చేసుకుంటాడా ?

ఆలోచనలు ఉప్పెనలాగ మనసులో అట్టు మిట్టాడుతూ ఉండడంవలన ఏసమాధానం చెప్ప లేక పోయాడు. అనుక్షణం కామేశ్వరి జ్ఞాపకం వస్తోంది. 'నన్ను మోసగించుతావా' అన్నట్లు చిన్న పుచ్చుకున్న ముఖంతో ఎదురుగా నిలుస్తోంది. 'తల్లితోనైనా చెప్పి మనస్సు మార్చలేనా' అన్న ఆశ ఒకవంక లాగుతూ ఉంటే, నిష్కర్ష మనిషి తండ్రి అన్న నిర్ధారణ మరో వంక బాధిస్తోంది.

అటు రామం పరిస్థితులు కూడ అసంతృప్తికరంగానే ఉన్నాయి. ఇంట్లోకి వెళ్తూనే భార్యను పిల్చేడు రామం. జవాబుగా ఒక సన్నని గొంతుక ఆవులసాలలోంచి వినపడింది. అసలే గోరుచుట్టు దానిమీద రోకటిపోటు !

"అంట్లేమిటే తోముతున్నావు" అంటూ ఆవులసాలవేపు వెళ్లేడు. మినుకుమినుకు మంటూన్న ఒక బుడ్డిదీపంముందు బురదలో పీటవేసుకుని గిన్నెలు తోముతూంది రామం భార్య. ఆదృశ్యం చూస్తూ నోట మాటరాక అలానే నిల్చుండిపోయాడు. ఆమె కాపని తప్పని సరిగా రోజూ ఉన్నదే. ఆ విషయం తనకీ తెలుసు. కాని ఆవేళమాత్రం చాల దు:ఖితుడయ్యాడు. "అమ్మ ముసిపోయింది. చెయ్యలేదు కాని, సీతేనా సాయంచెయ్యకూడదా" అనుకున్నాడు మనస్సులో.

"అదేవిటండీ అలా నిలపడిపోయేరు. లోపలికి పదండి. ఇప్పటికే చాల రాత్రయిందని, ఏపని తెమిలినా అయినట్లే అని గిన్నెలు రాసేస్తున్నాను. తినకున్న పని తినకున్నా తప్పదుకదూ" అంటూ, నూతిదగ్గర కాళ్లూ చేతులూ కడుక్కుంది.

"నువ్వుకూడా ఇంకా తినలేదా ?"

"మీరు రానిదీ ఎలా తినేస్తాను. కొత్తగా అడుగుతున్నారే."

"ఏం లేదులే. పద." ఇద్దరూ ఒకరి వెనుక ఒకరు నిశ్శబ్దంగా నడుచుకుంటూ వంట ఇంట్లోకి భోజనాలనిమిత్తం వెళ్లేరు. భోంచేస్తూ రామంవే అడిగేడు. "మన వాటం ఏం బాగు లేదు కదూ" అని.

"బాగులేకేం. అంచక్కా ఉంది. అయినా, బాగో, వోగో మీకు తెలియాలిగాని, నాకేం తెలుస్తుంది."

"పేటనుంచొచ్చి ఇంకా గుమ్మంలో అడుగు పెట్టేనో లేదో అప్పుడే చీవాట్లు మొదలెట్టేడు మానాన్న. ఒంటరిగా ఉన్నప్పుడో, మనం మాత్రమే ఉన్న సమయంలోనైనా, మాట అంటే నా కాట్టే బాధ అనిపించదు. మానాన్న కలవాటే. కాని, గుమ్మంలో అందరూ కూర్చున్నారు. రాయుడుగారూ, నర్సత్త, లింగమొదినా వాళ్ల పిల్లలూ-అంతమందిలోనూ నిలపెట్టి,తిట్టేడు మా నాన్న." అంటూ కంట నీరు పెట్టుకున్నాడు. తన బతుకే అంత. ఇంక విచారించి ఏం లాభం. "నాకు చాకిరీ తప్పదు. ఈ దీవనలూ తప్పవు."

"పోనిస్తురూ. భోంచేస్తూ ఎందు కలా విచారిస్తారు."

"నా గతి ఇలా కడుక్కుపోతూఉంటే, నీ బతుకూ అలానే ఉంది. నువ్వు జీతం నాతం ఇవ్వక్కర్లేని పనిమనిషివి."

"మనతీరే అంతైనప్పుడు, ఒకర్ననుకుని ప్రయోజనం ఏమిటి."

"అంటే నేనొక చదువులేని చవటననా నీ అభిప్రాయం."

"మిమ్మల్ని కాదండీ. మన ఇంటి తీరు గురించి."

"అందుకే ఎన్నాళ్లిలా ఏడవడం ?"

"లేకుంటే మరేంచేస్తాం. మన కాళ్లలో శక్తిలేక ఇంకొకరిమీద ఆధారపడ్డప్పుడు, సహించుకోవాలి."

"నాకుమాత్రం వేరుపడి, ఇంకొక ఊళ్లో ఉద్యోగం చెయ్యాలనుంది."

"ఆవేశంలో తొందరగా మాట్లాడేస్తున్నారు. ఇన్నాళ్లాయి ఓర్చింది ఇప్పుడేనేమిటి కష్టం అనిపిస్తోంది. వేరుపడ్డం అంటే ఎంత అప్రతిష్ఠ !"

"నా మనస్సు ఇవాళ ఎందుకో పరితాపంతో కుళ్లిపోతున్నది."

"ఏం ! మీ తమ్ముడు పేసయ్యాడనా !"

"ఆఁ! పేసయ్యాడా. నాకు తెలినే తెలిదే !!"

"ఫస్టుక్లాసులో. అందుకే అందరూ వీధి గుమ్మంలో కూచుని ....."

"పొంగిపోతున్నారు. నువ్విక్కడ దిక్కులేని దానిలా, అంట్లు తోముతూ మురిగిపోతున్నావు ... హుఁ! నాతో చెప్తే ఏడుస్తానని భయపడి పోయారు కాబోలు."

"ఇవాళ సందడికి మరిదే నాయకుడు. ఈ లడ్డూలు వేసుకొండి. మధ్యాహ్నం చద్ది (పులిహోర—శ్రీకాకుళం) పరవాన్నం కూడా చేసేం."

"అంటే ఇవాళ పండుగ చేసుకున్నారన్నమాటే."

"మీ కోసరమా ఏమిటి ?"

" నా గురించి ఇంత ఖర్చే. మొన్న వంకాయ తగువుతో మన ఇంటివిషయాలు వీధివీధల్లా తెలిసిపోయాయి."

"ఎందుకాగొడ విప్పుడు. అలాంటి తగువులు ఇప్పటికి లక్ష అయ్యాయి. మొన్నటి తగువు మొదటిదా ఏంవిటి ? ప్రతీరోజూ తెల్లారితే ఉన్న భాగోతమే కదూ."

సినిమానటులు

ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి.ఉత్తరప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.M.W.)PHAGWARA(N.R.)

RATNAM'S N-OIL
అంగనరములు బలహీనతి చెంది. చిన్నదనచో తిరిగి సుధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరా నూరగంజ్ వద్ద, హైద్రాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)


పెప్స్
గొంతు
మరియు
గుండె
బిళ్లలను
మీరు
సేవించేయడం
మీ దగ్గు త్వరితంగా పోవును
ఒక పెప్సను చప్పరించి, అందలి శమనకర ధర్మము జరిపే ఆవిరులను ఆస్వాదించండి. అవి వొప్పిని పోగొట్టి, గొంతువొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపును. పెప్స శక్తిశమనమును, శీఘ్ర నివారణను గలిగించును.

పెప్స్—వీటిలో హానికర ఓషధులు లేవు.
పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.
రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును
మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-54 TEL
సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
86, నైనప్పనాయకన్ వీధి, మద్రాసు-1

"అవుననుకో. మరోసారి మననంచేసుకుందా వేంవిటి. సరదాకే అనుకో."

రామం భార్య నవ్వింది. రామంకూడా నవ్వు కున్నాడు.

"మా నాన్నేమో ఇంటికి యజమాని· అంచేత పూర్తిగా వంకాయ అతనికి. సూర్యం పెద్ద చదువువాడు. రాకరాక- సెలవులకి ఇంటి కొస్తాడు అందువల్ల వాడికి మూడు పెడలు. మిగిలిన తనసంతు తిండానికున్నవాళ్లు. వాళ్లకి అర్థ వంకాయ. ఇది "మెంతి వంకాయ ఉపాఖ్యానం" అంటారు.

రామం భార్య నవ్వునాపుకోవడానికి ప్రయత్నం చేస్తూ "మరి నాకో" అంది.

"నీకా, నే నొదిలీసిన ఎంగిలిముక్కలు" నవ్వు కున్నా [illegible]గా. నిక్కృష్టంలో సంతోషం, గత్యంతరంలేని [illegible]తం.

"సోగకే ఎందు కీరభస."

"అలా ... రెత్తగా ఉండబట్టే మన

"బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా"

బతు కిలా ఉందే వెర్రిమొద్దా. ఒక్కసారి తిరగ బడు, నీ పరిస్థితు లెలా మారుతాయో తెలుసు కుందువుగాని."

"అవన్నీ మన ఊహలు. మనలాంటివాళ్లం తిరగపడితే, మనతిండిని మనకాళ్లతో తన్ను కున్నవాళ్ల మవుతాము."

"నీతో మాటలేంవిటి పోనిస్తూ. నిష్ప్రయోజనం"

"పోన్లెండి. అయితే, ఇంతకీ రెండ. వెయ్య మంటారా, ఒకటా."

"ఏమిటీ వీపాట్లా"

"కాదండీ లడ్డూలు."

"నా కక్కర్లేదులెస్తూ. చద్ది కొంచెం ఉంటే వెయ్యి."

"ఇంకెక్కడిదీ. మధ్యాహ్నానికే చాలలేదు."

"కొంచెం ఉంచలేకపోయావా ? నా కిష్ట మని తెలుసుగదా."

"అంతా కొలతప్రకారం జరగాలి. నేనేం చెయ్యగలను."

"బాగుందికదూ మన అవస్థ. దైన్యం అంటే ఇంకేమిటో నాకు తెలీదు. మొన్న సూర్యానికని అదేదో—దానిపేరు జ్ఞాపకం రావడంలేదు— ఆఁ! అది. ట్వీడు. ట్వీడుట ! మా చక్కని పేంటు గుడ్డలే ! ఆ గుడ్డ కొంటూంటే, నాక కూడా ఒక జరీఅంచు పంచ కొనమన్నాను. కొననే లేదు సరికదా, 'వాడు చదువుకున్నవాడు, పట్నంలో ఉంటున్నాడు. వాడి కివన్నీ కావాలి గానీ, కూపస్థమండూకంలా ఈ పల్లెటూరి బురదలో దొర్లే నీ కెందుకూ' అంటూ మదర గించేడు మా నాన్న. ఇంక తిండి విషయంలోనా అది

వేపుడు కాఫీ విత్తులు

తాజాగా చాలాకాలము వుండగలవు. స్వచ్ఛమైనవిగా కూడా వుండగలవు. రెండు వారములకు మీదు కావలసిన సరకు ఒకే దఫా కొని, మంచి డబ్బాలలో భద్రపరిచి, అవసరమైనపుడు మర పట్టి, కాఫీ చేసికొని ప్రత్యేకమైన తాజా కాఫీ రుచి, సువాసన అనుభవించండి.

వేపుడు కాఫీ విత్తులు

లభించు స్థలము:

ఇండియా కాఫీ డిపో

15, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1 ; 192, మౌంట్ రోడ్, మద్రాసు-2 ; 12, రంగనాథన్స్ వీధి, త్యాగరాయనగర్, మద్రాసు-17 ; 9, డాక్టర్ సుబ్బరాయన్ రోడ్, సేలం, వెస్ట్ బౌలివార్డ్ రోడ్, తెప్పకుళం, తిరుచినాపల్లి ; 1 వ నార్తు చిత్తైరి రోడ్, మధురై.

కాఫీ COFFEE BOARD బోర్డు

...లం చెయ్యక్కర్లేదు. రోజూ జరుగుతున్న భాగోతం ...స్తే తెలుస్తూనే ఉంది. తిండి , బట్టకీ, వాచిపోతూ ఉండడమే కాబోలు నా బ్రతుక్కి అర్థం" అంటూ వాపోయాడు.

"మధ్యాహ్నం తినకుండా నావంతు చద్ది ఉంచేను, మీరు తింటారుకదా అని" అంటూ చిన్న దొప్పలోంచి కంచంలో వేసింది.

"నాకు చద్దీ అక్కర్లేదు. వల్లకాడూ అక్కర్లేదు" అంటూ కంచం ముందు నుంచి లేచి పోయేడు రామం. తిండి సహించకే లేచిపోయేడో, మనస్సు పరిపరివిధాల శోకించడాన్ని ఆ ఉద్వేగం సహించలేకే లేచిపోయేడో కాని వెళ్తూ వెళ్తూ "ఇవ్వాళే ఏదో తేల్చెయ్యాలి" అన్న మాటలు తన భార్య విని నివ్వెరపోయింది.

వీధి అరుగుమీద ఇంకా బాతాఖానీ జరుగుతున్నాది. రామం అరుగుమీద కూర్చుంటూ "ఏంరా ! సూర్యం ! పరీక్ష పేసయ్యావుట కదూ !" ఫస్టుక్లాసు అన్న విశేషణం కావాలనే అన్లేదు.

"అవునన్నయ్యా ! ఫస్టుక్లాసులో పేసెయ్యేను. మరి—నాన్నేమో ...." అంటూ అప్పటివరకూ జరిగిన సమాలోచనా సారాంశం చెప్పబోయేడు.

"నాతో చెప్పలేదేంరా ! ఏనాడాయొచ్చేను."

"జ్ఞాపకం లేదన్నయ్యా" అంటూ క్షమించమన్నట్టన్నాడు. ఇంతలోనే శంకరయ్య వీ రిద్దరి సంభాషణ మధ్య చొరుకుని,

"ఏం నీతో చెప్పకపోతే. ఏమేనా మించిపోతుందా" అన్నాడు. రామం వెంటనే సమాధానం ఇవ్వలేదు. శంకరయ్య నోటంట వచ్చిన ఈ దురుసుమాట, అక్కడి వాతావరణానికి నిశ్శబ్దాన్నిచ్చింది.

"మీరు ఎన్ని మాటలతో నన్ను నా మనసుని పొడిచినా తృప్తి కలగనట్టుంది. ఇంక నే నీ నిందలు, అవమానాలు భరించలేను. నేనో నిశ్చయాని కొచ్చేను. ఆ నిర్ణయాన్ని ఆచరణలో పెట్టడానికి రెండు రోజులే అవకాశం" చాలా మెల్లిగానూ, దృఢంగానూ అన్నాడు రామం. ఈ మాటలు రామం నోటంటే వస్తున్నాయా అని అందరికీ ఆశ్చర్యం వేసింది.

రామాన్ని 'మేదకుడు' అనే భావించేరు గాని నిశ్చయాలు, మనోభావాలు ఉంటాయని ఎవ్వరూ భావించలేదు. ముఖ్యంగా సూర్యారావుకే ఆశ్చర్యం వేసింది. అన్నయ్యమాటలు హాస్యమో, ఏమో అనుకున్నాడు.

"అదేమి టన్నయ్యా అల్లి మేటమిచ్చినట్టు మాట్లాడేస్తున్నావు" రామానికి చాలా కోపం వచ్చింది."

"నువ్వంటూన్న పెడసరపు ఇంగిలిపీచు మాటలకి అర్థం నాకు బోధపడదు. నా మనసులో సంఘర్షణ టూకీగా చిన్న మాటల్లో చెప్తాను విను. నాకు జ్ఞానం వచ్చిననాటినుండీ ఈవరకూ ఏవిధంగా తలిదండ్రుల ఉపకారాన్ని పొందిఉన్నానో నాకు తెలీదు. పుట్టిన వెంటనే చంపేయకుండా పెంచడమే ఒక ఉపకారమైతే అది మహాభాగు. చదువూ, చట్టుబండలూ లేని నాకు, తిండికీ, గుడ్డకీ వాచిపోతున్న నాకు, జీతం నాతం అక్కరలేని కంబారిలా బతుకుతున్న నాకు, అసంతృప్తి, ఆవేదన ఎక్కువై పోతున్నాయి. అందుచేత, ఈ బ్రతుక్కింక స్వస్తి చెప్పి, ఇంకోతోవన పోదలంచుకున్నాను."

రామం మాటలు విని శంకరయ్య చప్పట్లు కొట్టేడు. "భేషుగ్గా ఉపన్యాసం ఇచ్చేవురా రామం. చాల దిట్టంగానే ట్రెయినింగు సంపాదించేవు."

"నాకు ట్రెయినింగు ఎవరిస్తారు నాన్నా. ఇస్తే మీ కోడలే ఇవ్వాలి. మీరు నన్నే కాకుండా ఇంకొక తల్లికడుపున పుట్టిన ఆడపిల్లని కూడా ఆడిపోసుకుంటున్నారు" అన్నాడు రామం.

"అధికంగా పేలకురా వాజమ్మా ! పోరు నష్టమూ పొందు లాభమూ అన్నారు పూర్వులు. నీ పోరు నిన్నే కొడుతుంది. ఏ నిర్ణయాలు చేసుకున్నారో ఏడవండి" అంటూ, శంకరయ్య విసురుగా లేచి తన గదిలోకి పోయి విరిగిపోతుందా అన్న చప్పుడుచేస్తూ తలుపేసుకున్నాడు.

అంత సంతోష వాతావరణం క్షణంలో విషాద కోపాలతో నిండిపోయింది. అందరూ ఒకరొకరే అరుగుమీద నుండి లేచిపోయేరు. పగలల్లా ఆనందంతో హాయి ననుభవించడాన్నేమో సత్తెమ్మ నేలమీదే నిద్రపోయింది. సీత మాత్రం వెళ్లలేదు.

"అన్నయ్యా !" చాల మెల్లిగాను, ఆప్యాయంగానూ పిల్చింది. రామం పలకలేదు.

"అన్నయ్యా ! ఎందుకంత కోపం నీకు ?"

"నీకు తెలీదు సీతా నేను పడుతూన్న ఆవేదన. నా మనస్సెప్పుడూ పరితపించి పోతూంది. ఒకసారి ఈ వెధవ మురికిగుంటలోంచి బయటపడి స్వేచ్ఛగా ఉండాలనిపిస్తుంది. మరోసారి నా ఆలోచనలు పితృద్రోహమా అనిపిస్తుంది. సూర్యం చదువు ఒక విధంగా మెరుగునపడింది, కనుక నీ పెళ్లికూడా జరిగితే ఎంతో బాగుండును అని ఆలోచిస్తాను. మరుక్షణంలోనే వీళ్ళ అవసరాలు తీర్చడానికే నా బ్రతుకంతా అని వాపోతాను. నాన్న ఇనప్పెట్లో మూట కదల్చడు. ఈ రోజుల్లో కట్న, కానుకలు నిలువెత్తున పోసినా, స్ఫురద్రూపం కలిగిన ఆడపిల్లల పెళ్లిళ్లే కావడంలేదు. మనలాంటి సాంసారికపు పిల్లల కెలా అవుతుంది. నీమీద దేముడికి కూడా కోపం వచ్చినట్టుంది" అన్నాడు రామం. సీత వెంటనే సమాధానం ఇవ్వలేదు.

"అది నిజమే నన్నయ్యా. నువ్వు డబ్బు పంపబట్టే చిన్నన్నయ్య చదువు ఇంతవరకేనా వచ్చింది" అని ఇంకా ఏమో చెప్పబోయి వూరుకుంది సీత.

"ఏం చెప్పు. ఏదో ఇంకా అందామనుకుని మానీసేవు. సూర్యానికి పంపకుండా నీ కోసం కూడబెట్టమనా ? అదెలా అవుతుంది సీతా ! నాన్నొప్పుకోడుగా."

"నాకూ తెలుసు. నే నీ అనాకారి జన్మ ఎత్తడాన్ని కదా, దేముడికీ, నాన్నకీ కూడా బరువైపోయాను" అంటూ ఏడవడం మొదలుపెట్టింది. రామం ఆమెను ఓదారుస్తూ, ఇంట్లోకి తీసుకుపోయేడు. సత్తెమ్మ అలా అరుగుమీదే ఒట్టి నేలని పడుకుంది ఆ రాత్రల్లా. రామం అసంతృప్తిగాని, శంకరయ్య కోపంగాని, సూర్యారావు సమస్య

నమ్మకమైన
పాతబియ్యం
«శ్రీవిజయ»
రైస్‌కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం.704

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.
రుచి

అన్ని కిరాణాకొట్లలో దొరకును.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
నానా కాస్మటిక్సు, విజయవాడ -2

మీరు చదవతగ్గవి
జీవిత రహస్యాలు: మీ దాంపత్య సుఖాభివృద్ధికి అనేక గొప్ప రహస్యాలు గల పుస్తకం వెల రూ. 3-50.
యువతి : యువతులను గురించి మీ రెప్పుడు కనివిని ఎరుగని అనేకకుతూహల విషయాలమయం. వెల రూ.3-50
సంతానం : దాంపత్య సుఖా లనుభవించు మాకూడ, గర్భనిరోధానికి 60 నవీన మార్గాలు. వెల రూ. 3-50.
దేశసేవ ప్రచురణలు
ఏలూరు, ఆంధ్రరాష్ట్రం, అసలు ఖరీదుకే వి. పి. పోష్టుద్వారా మీ యింటికి పంపబడును.

అబలసుధ
స్త్రీలసమస్తవ్యాధులకువజ్రాయుధం ప్రదరము ఋతుశూలసమస్త ఋతు దోషాలు అత్యుష్ణంతలనొప్పి. గుండెదడనడుంనొప్పి పైత్యములు, మొ॥ పోగొట్టి బలమిచ్చును. సీసా రూ 3.
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2

కుటుంబంలోని
ప్రతి ఒక్కరికీ చాలా మంచిది



క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది. మార్గో సబ్బుకు విశేషంగా వచ్చే నురగ చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుంచి శుభ్రపరచగలదు. ఉత్పత్తి చేసేటప్పుడు ప్రతి ఘట్టంలోను పరీక్ష చేయబడిన మార్గో సబ్బు మిమ్ము మరింత పరిశుభ్రంగా, రోజంతా ఉత్సాహంగాను వుంచగలదు.

మార్గో సబ్బు

కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

దక్షిణఇండియా ఆఫీసు 8/149 బ్రాడ్వే మద్రాసు-1.

CMC-14 TE

“బలీయ సీ కేవల మీశ్వరాజ్ఞా”

గాని, ఆఖరుకి సీత పడ్డ ఆవేదనగాని, ఆమెను సుషుప్త్యవస్థలో అంటలేకపోయాయి.

2

శంకరయ్యా, పాపయ్యా బంధువులూ స్నేహితులూను. పాపయ్య సత్తెమ్మకి ఏదో వరసని అన్నయ్య అవుతాడు. ప్లీడరుగుమాస్తాగా పనిచేసి, కొంత వెనకవేసుకున్న పాపయ్య అరవై ఏళ్ళు పైబడ్డాయని తన గుమాస్తావృత్తికి స్వస్తిచెప్పి కొడుకు నర్సింహానికి సంసారపు బాధ్యత వదలి సుఖంగా వృద్ధాప్యం గడుపుతున్నాడు. సంతతి కోసం తపించితపించి నర్సింహాన్ని నడి వయసులో కన్నాడు పాపయ్య. మరి నాలుగు సంవత్సరాలకే కామేశ్వరి పుట్టింది. ఆ తర్వాత పాపయ్య అర్జునాపరుడై, బాగానే సంపాదించేడు. కామేశ్వరి ఎప్పటికేనా పరాయివాళ్ళయింటికి వెళ్ళవలసినదే. అంచేత పాపయ్య తనలో తాను నిర్ణయించుకున్నాడు కామేశ్వరి పెళ్ళి వైభవంగా చేయాలని.

అదేసమయంలో తనకి బంధుపూ స్నేహితుడూ అయిన శంకరయ్య కూతురు సీతని నర్సింహాని కిచ్చి వివాహం చేయాలనుకుంటున్నాడని సూచావాచా చెప్పేడు. ఈ సంబంధం పాపయ్య కిష్టమే అయినా పాపయ్య భార్య, తన కొడుకు నర్సింహం ఇద్దరూ 'ససేమిరా' వద్దన్నారు. గౌరవానికి భంగం రాకుండా, స్నేహం చెడకుండా ఉండేటట్లు పాపయ్య “కామేశ్వరికి సంబంధాలు ముందు వెతుకుతున్నాను. దాని పెళ్ళి అయాక నర్సింహంపెళ్ళికి యత్నాలు చేయాలనుకుంటున్నాను” అని నచ్చ చెప్పడానికి ప్రయత్నించాడు.

శంకరయ్య పాపయ్య కన్న ఆస్తిపరుడు. అంచేత శంకరయ్యకి తనుకాక ఎదుటవారిని లోకువగా చూడడం అన్న స్వభావం కలవాడవటాన్ని, కొంచెం చులకన పాపయ్యంటే. ఏదేనా మిష దొరుకుతుందా తన ఆధిక్యత ప్రదర్శించడానికి, అని ఎదురుచూస్తున్న శంకరయ్య “నీకు ఈసంబంధం నచ్చలేదని చెప్పకూడదుటోయ్ !” అని పెడుసుగా సమాధాన మిచ్చేడు. అదిమొదలు శంకరయ్య పాపయ్య శత్రువుల క్రింద మారిపోయారు.

'కుటుంబ గౌరవం వీధినపెడితే లొంగకేమవుతాడు' అని దురభిప్రాయపడ్డ శంకరయ్య 'ఏం జూసుకుని విరగబడుతున్నాడో ప్లీడరు గుమస్తా పాపయ్య వాడి కొడుకు దేబెయ్యా” అని అడిగిన వాళ్ళకి అడగని వాళ్ళకి చెప్పి, చెప్పించి, ఆ చిన్న ఊళ్ళోనే అందరినోటా నర్సింహానికి బదులు 'దేబెయ్య' అన్న పేరు వాడుకలోపడేవరకూ పాటుపడ్డాడు. పాపయ్య సాత్వికుడు. ఆగ్రహం లేనివాడు. అదీకాక, ఆడపిల్ల తండ్రి. తన స్వామత

తాను గ్రహించుకుని, ఆవేశపడడంవల్ల, కామేశ్వరికి వివాహం అవకుండా రసాభాస అవుతుందన్న భయంవలన, శంకరయ్యని ఏమీ అన్లేదు. కాని నర్సింహం ఆ నిశ్శబ్దాన్ని భేదించాడు.

"కనురెప్పలులేని ఆ కురూపి సీతని పెళ్ళాడిన వాడు, కళ్ళున్నా లేనివాడై యుండాలి. దాన్ని పెళ్ళాడేకన్నా, కన్నూ, ముక్కూ తీరుగా ఉన్న రాతిబొమ్మని పెళ్లిచేసుకుంటే నయం" అని ప్రతి ప్రచారం సాగించేడు. దీంతో శంకరయ్య అహం పెరిగింది. ప్రతీకారవాంఛ ఇనుమడించింది.

నర్సింహం చేస్తూన్న దుష్ప్రచారం మంచిది కాదని, అతని చెల్లెలు కామేశ్వరికి కూడా వివాహం కావాలికాబట్టి ఆడపిల్లలు ఇంట్లో ఉన్నప్పుడు అంత హద్దుమీరి ప్రవర్తించడం మంచిదికాదని, రెండు కుటుంబాలూ స్నేహితంగా ఉండడం ఎంతో లాభదాయకమని బోధించే ఉద్దేశంతో ఒకనాడు సూర్యారావు పనికట్టుకుని పాపయ్య ఇంటి కెళ్ళేడు. వీధి గుమ్మంలో కూర్చుని కామేశ్వరి ఏదో అల్లిక చేస్తూన్నట్టుంది. తలంటు పోసుకోవడాన్ని తెలికైన ఆమె [illegible]లాలకలు ఫాలం మీద పడుతూ ముచ్చటగొల్పు[illegible]న్నాయి. సన్నని నడుముని చుట్టి, ఉబికీ ఉబకని ఆమె వక్షోజాల్ని పాదుని చుట్టుకున్న తీవలా పెన వేసుకుని బుజంమీదినుండి నిశ్చింతగా వాలిన ఆమె పైట చెరగుని చూసి, సూర్యారావు రెండుక్షణాలు స్తబ్దంగా నిల్చుండిపోయాడు. తన మనస్సే శంకించినట్టనిపించింది. తన ఆశ్చర్యసంభ్రమాలు కామేశ్వరిని చూసినందువల్లనా లేక ఆమె పైటచెరగు వల్లనా ? అని. కాని సున్నితమైన, సుందరమైన భావనాపరంపరలో తేలియాడుతున్నవాడైనందున, మెదడుని, రాయబారానికి పంపి, మనసుకి నచ్చచెప్పేడు; "మానవత్వంకలిగిన నేను, ఆ జీవంలేని పైట చెరగు పెనవేసుకుని ఉండడం చూసి, ఓర్వలేక, నా కా అదృష్టం పట్టలేదే అని ఆశ్చర్యం కల్గడాన్ని అలా నిల్చుండిపోయాను. అందువల్ల నా తప్పేంలేదు" అని.

సూర్యారావుని చూసి, కామేశ్వరి లేచింది. మర్యాదగా "రా ! సూర్యం!" అంటూ చాపమీద కూర్చోబెట్టింది. పెరట్లో మాట్లాడుతున్న వాళ్ళ అమ్మని పిల్చింది. ముగ్గురూ కలిసి కాలక్షేపప్రసంగం, యోగక్షేమాలు మాట్లాడిన తర్వాత "ఒస్తానని' చెప్పి సూర్యారా వివతల పడ్డాడు. ఏ పని నెరవేర్చడానికి వెళ్ళేడో అది మరచి మరో క్రొత్త తీయనిబాధని కోరి తెచ్చుకున్నాడు. ఎప్పుడు తలంపులోనైనా మసలని కామేశ్వరి గడియగడియకీ జ్ఞాపకం వస్తోంది. నిందాపూరితంగా తన సోదరివిషయంలో దుష్ప్రచారం చేసిన నర్సింహం చెల్లెలు కామేశ్వరి, ఆమెనా తాను ప్రేమిస్తున్నది. 'ఛీ' అని తృణీకరించాలనుకున్నాడు. కాని మనస్సొప్పలేదు. కాలేజీ వాతావరణం అక్కడి కలాపాలు సంఘటనలు అన్నీ తలంపులోకొచ్చి మనస్సును వేధించసాగాయి. సంస్కారం ఉన్న తనుకూడా

చిత్రకారుడు : ఎం. ప్రసాదరెడ్డి (కడపజిల్లా)

ఉన్నదున్నట్టు ఒప్పుకోక నిజస్వరూపాన్ని మరుగు చేసి పైకి బడాయిగా తిరగడం తన అంతరాత్మనీ వ్యక్తిత్వాన్నీ మోసపుచ్చడమే అనిపించింది.

"వాస్తవానికి సీత—కామేశ్వరి ఇద్దరినీ సరిపోలుస్తే, అనకూడదుకాని హస్తిమశకాంతరం తేడా ఉంది. కామేశ్వరి సుందరి. సీత కాదు. కామేశ్వరి శ్రావ్యమాధుర్యాలు నిండేటట్టు పాడగలదు. సీత నోరే మెదపదు. కామేశ్వరి మేలిపసిమి శరీరచ్ఛాయతో మెరిసిపోతుంది. సీతనల్లని దేహంతో అనాకర్షణీయంగా ఉంటుంది. అశాశ్వతమైన రూపమా ప్రధానం ప్రేమించడానికి పెళ్ళాడడానికిన్నీ. ఔను" అని మనసుకి సమాధానం చెప్పుకున్నాడు. పెళ్లిచూపులంటే మరేమిటి ? వివాహము చేసుకొనబోయే కన్య రూపసి అవునా కాదా అనే కదూ ! మనసు మంచిదవునా కాదా అని చూసినంతమాత్రాన గ్రహించగల గొప్పవాళ్ళు పెళ్లికొడుకులుగా పుట్టలేదు" అనుకున్నాడు.

సూర్యారావుకి ఆలోచిస్తున్నకొలదీ నర్సింహంలో తప్పులేదనిపించింది. కామేశ్వరి స్థానంలో సీతే ఉంటే, ఆమెకోసం ఈవిధంగా పరిత[illegible]వేవాడా ? అటువంటిది నర్సింహం సీతని పెళ్లిచేసుకో[illegible] ఎందుకో తనకు కోపం [illegible] న్యాయమో, అన్యాయమో సూర్యార[illegible]ని పెళ్లి చేసుకోవడానికి కృతనిశ్చ[illegible]. కామేశ్వరియొక్క తలిదండ్రుల[illegible]కూడా అంగీకార సూచితంగ[illegible]. కామేశ్వరిని కూడ వీలు చ[illegible] ఆమె మనస్సులో ఏముందో [illegible]పు గాని, ఆమె తలిదండ్రుల చాటుబిడ్డ. ఏం చెప్పగల్గుతుంది. అయినా ఆమోదచిహ్నంగా పదేపదే సూర్యారావు కళ్ళపడేటట్టు మెసులుతూ ఉండేది.

అన్ని ఆటంకాలూ తీరేయని ధైర్యంచేసి శంకరయ్యతో సంగతిసందర్భాలన్నీ విపులంగా మాట్లాడాలని వెళ్ళేడు. కామేశ్వరిప్రాసు ఎత్తిందే తడవుగా శంకరయ్య ఉగ్రరూపుడయ్యాడు. "నీకెంత సిగ్గులేదురా. పౌరుషహీనంగా ప్రవర్తిస్తున్నావు. నీ చెల్లెల్ని చేసుకున్నాడూ వాడి కొడుకు. అటువంటిది వాడి కూతురుని చేసుకుంటానని చెప్పడానికి నీకు నోరెలా ఆడింది" అని నానామాటలూ అన్నాడు. ఆ తర్వాత తండ్రీకొడుకులూ చాలవరకూ వాదించుకున్నారు. సూర్యారావు కామేశ్వరిని తప్ప మరెవ్వరినీ పెళ్లి చేసుకోడనీ, శంకరయ్య ఆ వివాహం తాను బ్రతికుండగా జరగబోదనీ ప్రతినలుపట్టి విడిపోయేరు. కొన్నాళ్ళపాటు, తండ్రీ కొడుకు మాట్లాడుకోవడం కూడ మానుకున్నారు.

ఇదంతా జరిగి చాలాకాలమైంది. కాలం పరిస్థితుల తీవ్రతని పరిహరిస్తుంది కదా ! అందుకు అనుకూలమైన అదృష్టం కూడ కలిసివస్తే ఆ పట్టుదళ్ళలవల్ల కలిగిన కోపతాపాలు వేగం చల్లారుతాయి. సూర్యారావు బి. ఏ క్లాసులో ప్రవేశించడం, ఆపైన ఫస్టుక్లాసులో ఉత్తీర్ణుడవడం, ఇవన్నీ శంకరయ్యని సూర్యారావు పట్ల సుముఖుడుగా మార్చివేసేయి. అప్యాయత అభిమానం వృద్ధి అయ్యాయి. అప్పుడప్పుడు కలుగుతూన్న మనోవైకల్యాలు కూడా పూర్తిగా

(60 వ పేజీ చూడండి)

గ్నిపోయాంఋ. సూర్యారావు అభిప్రాయాన్ని మార్చివేయాలంటే ఇంతకన్న మంచిసమయం లభించడం దుర్లభం అని శంకరయ్య మనసులో అనుకున్నాడు. ఇదే సమయం పాపయ్య కుటుంబం మీద కసి దీర్చుకోవడానికి కూడ.

అన్నీ కలిసివచ్చిన సుముహూర్తంనాడు శంకరయ్య ఎడ్వొకేటు వెంకటశాస్త్రిగారి కుమార్తెను సూర్యారావుకి వివాహం చేయడానికని బంధువుల సమక్షంలో అనుమతించేడు. సూర్యారావుతో ఊసుకేనా ఆమాట అనకుండా కొన్నాళ్లు మనసులోనే ఉంచుకుని ఆనాడు పరీక్ష పేసయిన సంతోషసమయం కాబట్టి ఆట్టే ఆలోచన చెయ్యడానికిగాని, ప్రతికూలంగా మాట్లాడడానికిగాని అవకాశం ఉండదని సూర్యారావు చదువుకీ, సీతపెళ్ళికీ లంకెపెడుతూ, వెంకటశాస్త్రిసంబంధంవిషయం చెప్పేడు.

ఆలోచనలు ఉప్పెనలా మనసులో అట్టు మిట్టాడుతూ ఉండడంవలన ఏ సమాధానం చెప్పలేక పోయాడు. ఆక్షణంలో కామేశ్వరి జ్ఞాపకం మనసుని మరింత కృంగదీసింది. 'నన్ను మోసగిస్తావా' అని దీనంగా అడుగుతూన్నట్లు కామేశ్వరి ప్రతిబింబించసాగింది. తల్లితోనైనా చెప్పి ఈసంబంధం తప్పిపోయేటట్లు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నాడు సూర్యారావు.

మధ్యాహ్నం పన్నెండు దాటింది. 'భర్త రాలేదేమా ?' అనుకుంటూ ఇంట్లోంచి వీధిలోకి క్షణాని కోమారు వస్తోంది రామం భార్య. సత్తెమ్మ వీధిలోనే కూర్చుని 'పాందాన' ముందుకు లాక్కుంది. ఆమె తాంబూలానికి వేళాపాళా అవసరంలేదు. అందులోనూ వాళ్ల ఊరు తమలపాకులతోటలకి ప్రసిద్ధి కూడాను. ఆమె మనస్సులో కూడా శంకరయ్యా రాలేదు, రామం రాలేదు, అని కలతపడుతోంది. మెల్లిగా సూర్యారావు ఆమెవద్ద కూర్చుని ఏవిధంగా మొదలు పెట్టడమా అన్నట్లు ఒక్కక్షణం నిశ్శబ్దంగా మౌనం వహించేడు.

"అమ్మా ! నువ్వుకూడా విన్నావుగా నిన్నటి మాటలు."

"ఊఁ !"

"అన్నీ తెలిసి కూడా ఏమీ అనకుండా ఊరుకున్నావేం."

"దేనిగురించి అన్నీ తెలుసునంటున్నావు."

"నువ్వు విన్లేదూ. ఏడ్వొకేటుగారు ఇవ్వబోయే కట్నంతో సీతకి పెళ్లి నాకు ముందు చదువూనట !"

"హాఁ, అదా. ఆసంబంధం మంచిదే కదూ !"

"పెళ్లిచేసుకుని సుఖపడవలసినది నేనే నంటావా ?"

సత్తెమ్మ సమాధానంగా బుర్ర ఊపింది.

"నేను కామేశ్వరిని పెళ్లాడతానని ఇంతకు ముందే నీతో చెప్పేనుకదూ. మళ్ళా ఇప్పుడెందు కీ కొత్త బేరం."

"బలియసీ కేవల మీశ్వరాజ్ఞా"

(39వ పేజీ తరువాయి)

"నాకేం తెలుస్తుంది నాయనా. అంతా మీ నాన్నగారిష్టప్రకారం జరగాలి. నామాట కేమేనా విలువుంటేకదా నే చెప్పేది" అంది. కాని ఆమె హృదయంలో కూడా ఏదో బాధ ఉన్నట్లనిపించింది. గతం అంతా ఇద్దరిహృదయాల్లోనూ ప్రతిఫలించింది. తల్లివలన కూడా ఏ సహాయం జరగడానికీ అవకాశం లేదని తెలుసుకున్న సూర్యారావు లేవబోతూఉంటే, శంకరయ్య ఆ వెనకే బరువైన సంచీతో రామం గుమ్మం ఎక్కేరు.

తండ్రీ కొడుకూ ఒకేసారి కలిసొచ్చారే అన్న సంతోషంచేత చిన్ననవ్వుతో "ఇంతాలస్యం చేసేరేంవిటండీ"అని భర్తని పలకరిస్తూ, "అదేమిటిరా రామం ఆ సంచీ" అని రామా న్నడిగింది సత్తెమ్మ.

"సంచీ చూస్తూ సంచీ ఏంవిటని అడుగుతే ఏం చెప్పమంటావమ్మా ?" అంటూ ఎదురు ప్రశ్న వేసేడు రామం.

"జవాబు తిన్నగా చెప్పరా. వెడసరంగా మాట్లాడడం ఓ గొప్పనుకుంటున్నావు కాబోలు" అంటూ శంకరయ్య కసిరేడు.

"మీ ముఖం చూస్తే నాకు తిన్నగా రాబోయే మాటకూడా వంక పోతుంది. నా సమాధానం అమ్మకు కాదు. మీకు" అంటూ దోషిని వేలు చూపించి నిర్దుష్టంచేస్తూన్నట్లు చెప్పేడు.

అనవసరంగా మాట్లాడినందున వచ్చే అవమానాల వలన పరితపించినట్లు సత్తెమ్మముఖం ముకుళితమై పోయింది. ఆమె మనస్సు చాల సున్నితమైనది. గుంభనగా ప్రవర్తిస్తూన్న ఆ మనుష్యులు, ప్రతివ్యక్తి ఏదో ఒక అసంతృప్తితో వాడిపోయిన ముఖంతో మెలగుతూ ఉండటాన్ని కలివిడి తప్పిన ఆ యిల్లు, ఇవన్నీ చాలవన్నట్లు, మాటమాటకీ కలహం చెలరేగుతూన్న ఆ వాతావరణం సత్తెమ్మని కలవరపరచేయి.

గురువు—రామూ, ఒకపద్య పాదం చెప్పరా.

రాము—సుగ్రీవుని ఎడమ కాలు శునకము కరచెన్.

గురువు-కుడికాలు ఎందుకు కరవలేదురా?

రాము—గణాలు సరిగా కుదరనందున సార్.

జె. సాంబశివరావు (పేరేచర్ల)

భర్త చేతులో సంచీ తీసుకొనేటందుకు ఎదురుగా తన భార్య వెళ్తే, విసుక్కున్నాడు రామం. "ఇంకా నువ్వు సిద్ధం కాలేదుటే" అంటూ.

"ఇంకా ఇప్పుడేకదూ మీరూ మావగారూ రావడం."

"తెమిల్చు తొందరగాను. నీ అత్తమామల భక్తి తర్వాత చూపించచ్చునులే బస్సుకి వెళ్ళిపోతూవుంటే మావరత్తులు చేస్తున్నావు."

"బస్సేమిటిరా ? ఎక్కడికీ ప్రయాణం ?" అంటూ సత్తెమ్మ ప్రశ్నించింది.

"వాళ్ల ఊరి బస్సు. ఇప్పుడది పుట్టింటికి పోతూందిలే."

"మొన్ననే కదూ వచ్చింది ఇంత లోంచిలో ఏమిటా ఉప్పెన. నాకేం బోధపడకుండా ఉంది"

"అది వెళ్లిపోనాలమ్మా. లేకుంటే నే ననుకున్న పన్లేమీ అవవు." అంటూ భార్యవైపు చూసి "ఈ ఇంటికో ఆఖరుదండం పారెయ్యి" అన్నాడు.

"ఇంకా బోంచెయ్యలేదురా."

"మరీమంచిది. అఘోషంగా పోయిందని అందరికీ జ్ఞాపకం ఉండిపోతుంది."

"మీరేనా చెప్పండీ వాడికి. వెర్రెత్తిన ట్లున్నది" అని సత్తెమ్మ శంకరయ్యని ప్రాధేయపడుతూ అడిగింది.

"నువ్వేనా చెప్పు వదినా ! ఇప్పుడు రానని" అంటూ సూర్యారావు బతిమాలేడు.

"అలా ఎందు కంటుందిరా అది ? ఈ తతంగం అంతా దాని కుట్రేకదూ. పెళ్ళాము నెక్కడికి వెళ్తుందో— మళ్ళా ఈ గుమ్మం ఎలా తొక్కుతుందో చూస్తాను" అంటూ శంకరయ్య మండిపడ్డాడు. సత్తెమ్మ కోడలివైపు వెళ్లింది. సీత వదినభుజంమీద చెయ్యివేసి, ఏడుస్తూవుంటే ఓదార్చింది. భార్య ఏడుపు చూసి, రామం 'ఏడ్చి ప్రయోజనంలేదు. నేను లేకుండా నువ్విక్కడుంటే, వీళ్ళు నిన్ను పీల్చి పిప్పి చేస్తారు" అంటూ ఓదార్చబోయేడు

ప్రయాణసన్నాహం జరిగిపోయింది. మరచెంబుతో పాలుపోసి సీత వదిన కప్పచెప్పింది. సత్తెమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ కుంకం పసుపూ పొట్లాంగట్టి చేతి కందించింది. రిక్షాలో కూచుని వెళ్ళబోతూ ఉంటే సీత 'నాకు పెళ్ళయితే అప్పుడేనా రావా వదినా !" అంటూ వాపోయింది. రిక్షా బయలుదేరింది. రామం అప్పుడే బస్సు స్టాండుకి భార్యను దిగబెట్టడానికని వెళ్ళిపోయేడు. శంకరయ్య, సూర్యారావు ఇంట్లోనే ఉండిపోయేరు చూడడానికేనా ఇవతలికి రాలేదు.

3

ఉదయాన్నే లేచి స్నానపానాదులు ముగించుకుని వీధిగుమ్మంలో కూర్చున్నాడు శంకరయ్య. లోపలనుండి తీవ్రమైన మాటలు వినిపిస్తూన్నా తనకేం పట్టనట్లూరుకున్నాడు. రామం గుమ్మంలో కొచ్చి "నేనుకూడా వెళ్లిపోతున్నాను" అని శంకరయ్యతో చెప్పేడు.

"పెళ్ళాంతో నిన్ననే పోవలసినవాడివి, ఇవాళ వరకూ ఎందుకు నాయుదావేసేవు" అన్నాడు శంకరయ్య రామం ఇటు తిరిగిచూడకుండా ముందుకు సాగిపోయేడు ఇంట్లో సత్తెమ్మ ఏడుస్తూంది. సీత తల్లి నోదారుస్తోంది. కళ్ళు తుడుచుకుంటూ సూర్యారావు తండ్రికెదురుగా నిల్చున్నాడు.

"ఏం. నువ్వేమిటి చెప్పతలంచుకున్నావు" అంటూ శంకరయ్య రవుద్రాకారుడై అపర శంకరుడిలా అడిగేడు.

"నేను వెంకటశాస్త్రికూతుర్ని పెళ్ళాడను" అన్నాడు సూర్యం.

"నేను నీకు చదువుకూడా చెప్పించను."

"సీత పెళ్ళి కూడా చెయ్యను, అనండి నాన్నగారూ" అన్నాడు గతసంభాషణ జ్ఞాపకానికి తెస్తూ.

"నీ కదంతా అనవసరం."

"మీ కేదైతే అవసరం ?" చాలా ధైర్యంగా అన్నాడు సూర్యారావు. "అనవసరంగా కోపంపడి పోతున్నారు నాన్నగారూ."

"అవునండీ కొడుకుగారూ ! నా కిప్పుడు కోపమే కాదు మిమ్మల్ని నాశనం చేసెయ్యా లనుంది కూడా."

కొంచెంసేపు ఇద్దరూ మాట్లాడలేదు. ఇంతలో ఎవరో శుభలేఖనందించేరు. సూర్యారావు పుచ్చుకుని చదివేడు. విస్మయభ్రాంతులు క్రమ్ముతూ న్నట్లనిపించింది. తన కాళ్ల క్రింద భూమి బీట లొతున్నట్లనిపించింది.

"ఏంతపనైంది. అమ్మా ! అమ్మా !" అంటూ శంకరయ్య కెదురుగా నీరసంతో చతికిలపడ్డాడు. ఏమిటో ఇంకో ఉపద్రవం అని సత్తెమ్మ తొందరతొందరగా ఇవతలి కొచ్చింది.

"అమ్మా ! కామేశ్వరికి మరో సంబంధం నిశ్చయమైంది వచ్చే ఏదహారుని పెళ్ళి" అంటూ శుభలేఖ చూపించేడు "తగినశాస్తి జరిగింది" అని శంకరయ్య ఒక నికటాట్టహాసం చేసేడు. బొటనవ్రేలు తన గుండెవేపు చూపిస్తూ, "నేనూరా చేసేను. నువ్వు ఎడ్వొకేటుగారి సంబంధం ఒప్పుకోవని నాకు తెలుసు. అంచేత పాపయ్యకి చేటభారతం అంత ఉత్తరం రాసేను. ఆఖర్ని ఊళ్లోకూడా ఉండనివ్వనని బెదిరించేను. నాస్తోమత శక్తి తెలిసినవాడు కాబట్టి, పాపయ్య వాడి కూతురుకి ఇంకో సంబంధం చూసుకున్నాడు. ఇప్పుడేనా మించిపోయింది లేదు. నువ్వు వెంకటశాస్త్రి కూతురుని చేసుకుంటానను. ఎన్ని లాభాలు మన కున్నాయో తెలుస్తుంది. ముఖ్యంగా సీతకికూడా పెళ్ళయిపోతుంది" అన్నాడు శంకరయ్య విజయగర్వంతో.

"చూసేవా అమ్మా ! ఎంతసంతోషమో నాన్నగారికి. వదిన పుట్టిల్లు చేరుకున్నా మనకు బాధలేదు. అన్నయ్య ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి వాడిదారిన వాడు వెళ్ళినా మనకు కష్టంలేదు. అమ్మ ఏమీ చెయ్యలేక ఏడుస్తున్నా మనకు ఫరవాలేదు. సీత మిమ్మల్ని అహరహాలు నిందిస్తున్నా ఫరవాలేదు. కాని నేను వెంకటశాస్త్రి



చిత్రకారుడు—కలువకొలను సదానంద (పాకాల)

కూతురిని పెళ్ళాడితే ఒక్కుమ్మడిగా లాభాలొస్తాయి, అదేనా మీ రంటున్నది నాన్నగారూ ! ఆయ్యో భగవాన్ ! కొంప కుండపెంకుల్లా చెల్లాచెదరైపోయింది. ఇంక నేనీ కుత్సితవాతావరణంలో ఉండలేను. సెలవు !" అంటూ సూర్యారావు గుమ్మందిగి కట్టుగుడ్డలతో అలానే వీధులో పడ్డాడు. శంకరయ్య చూస్తూ ఊరుకున్నాడు. "వీళ్లు రాత్రయేసరికి కొంపచేరుకోరూ" అనుకుంటూ.

హఠాత్పరిణామాలకి తట్టుకోలేక, అప్పటికే ఖేదంతో కృశించిఉన్న సత్తెమ్మ జోగిపోతూ ఉంటే సీత ఇంట్లోకి తీసుకువెళ్ళి కూర్చోపెట్టింది. అదే నిముషంలో గొల్లుమని ఏడవడం మొదలుపెట్టింది. ఈఏడుపు విని శంకరయ్య వ్యూహాప్రపంచంలోంచి మామూలుస్థితి కొచ్చేడు "ఎవరో చచ్చిపోతున్నట్లు ఎందు కేడుస్తున్నావే ?" అని విసుక్కుంటూ లోపలి కొచ్చేడు. అచేతనంగా కొయ్యబారిపోతూన్న సత్తెమ్మనిచూసి చలించి పోయేడు. మానవుడిలో కష్టపరంపరకన్న దుఃఖపరంపర విచిత్రమైన మార్పు తెస్తుంది.

ఏడుపు విని ఇరుగు పొరుగువాళ్ళు రావడం మొదలుపెట్టేరు. "నా భార్య చచ్చిపోయిందర్రో" అని తల బాదుకుంటూ వీధిగుమ్మంలో ఏడుస్తూ కూర్చున్నాడు శంకరయ్య. పొరుగునే ఉన్న చిట్టెన్నగారు నాడిచూసి వెంటనే వైద్య సహాయం ఇప్పించిన కొంతసేపటికి సత్తెమ్మకి తెలివొచ్చింది. కాని పదిహేను రోజుల వరకూ పక్క మీదనుండి లేవలేకపోయింది. శంకరయ్యలో మార్పు రావడానికి పరిస్థితులు కూడ చాల దోహదం చేసేయి. ఇంత సంక్షోభపడడం, ఇల్లంతా బీభత్సం అయిపోవడం బహుశా జీవితంలో మొదటిసారే చూచిఉంటాడు. బంధువులలో ఏ ఒక్కరూ కూడ 'పాపం శంకరయ్యకు ఏం కష్టం వచ్చింది' అన్న పాపాన పోలేదు. ముఖం ఎదురుగా అంతకుముందు స్తుతించిన వారు కూడా ఇప్పుడు ఏవగించుకోవడం దూషించడంకూడా మొదలుపెట్టేరు. 'వెధవలకు ఎడ్డిలుకట్టి డబ్బు గణిస్తే ఆఖరుకి మిగిలింది ఇంతేనోయ్' అని హేళనగా అంటూ ఉండడంకూడ విన్నాడు శంకరయ్య. "జ్ఞానం వచ్చిన ఇద్దరు కొడుకులూ తండ్రినొదిలి వేరు పడ్డారంటే తండ్రిలో ఏలోపం లేకుండా ఉంటుందా ?" అని నిందించడం చెవులారా విన్న తర్వాత, ఏకాంతంలో ఒక్కసారి తలంపురాగా నాలుగైదుసార్లు బుర్ర మొత్తుకున్నాడని కూడ వినికిడి. ఇంట్లో జబ్బు మనిషి సత్తెమ్మ అహరహాలు 'రామం', 'సూర్యం' అని పలవరింతలు. ఇంటిపని యావత్తూ సీతభుజాలమీద పడటాన్ని, శంకరయ్య స్వయంగా సత్తెమ్మకు సేవ చెయ్యవలసి వచ్చింది. ఆమెకు తెలివి వచ్చినప్పుడల్లా కళ్ళుతెరిచి చూసేది. ఎదురుగా శంకరయ్యను చూసి, భ్రూకుటి ముణుచుకుంటూ విసుగుతో ప్రక్కకుతిరిగి కళ్ళు మూసుకునేది.

ఎన్నడూ ఎదురుతిరిగి ఎరుగని తనభార్య తన్నుచూసి అసహ్యించుకుంటున్నదని గ్రహించిన శంకరయ్య దీనుడైపోయాడు. గుండె నిబ్బరం దిగజారిపోయింది. 'రాత్రికి ఇల్లు చేరుకోరూ' అనుకున్నాడు కాని పదిహేను దినాలు గడిచినా, కొడుకులు తిరిగి రాలేదు. ఓ ఉత్తరం ముక్కకూడా లేదు తన పరితాపం, మనోవేదన ఇంకొకరికి చెప్పడానికేనా ఎవ్వరూ స్నేహరూపంగా రావడమే మానుకున్నారు. ఇదంతా దైవికం, అని ఎర్రి పుచ్చుకోవడానికి అవకాశం లేకుండా సత్తెమ్మ అవస్థ ఎప్పటికప్పుడే జ్ఞప్తికితెస్తోంది 'స్వయంకృత పాపఫలితమే ఇదంతా' అని.

ఓనాటి సాయంత్రం గుమ్మంలో ఒకవార ఏంచెయ్యడానికీ పాలుపోక కూర్చున్న శంకరయ్య, ఎవరో తన్ను పిలిచినట్లు విన్నాడు.

'ఎవరు బాబూ ?" అ అడగడంతో ఆశ్చర్యం, సందేహం కలిసి ఉన్నట్లు వినిపించింది.

"నేనే మామయ్యా !"

"నువ్వా న . . . ?" నిలువునా ఒణికిపోయేడు శంకరయ్య.

"నేనే నర్సింహాన్ని" అంటూ గుమ్మం ఎక్కి శంకరయ్యకెదురుగా నిల్చున్నాడు. తనపరువు నాశనం అవడానికి ముఖ్యకారణం నర్సింహం అని తెలుసు. ఈ దురవస్థలో స్వయంగా నర్సింహం ఒచ్చేడని తెలిసి దీనాతిదీను డయ్యాడు.

"నేను చచ్చిన పాముని నర్సింహం ! ఇంకా నన్ను పొడుస్తావా. నీకాళ్ళు పట్టుకుంటాను. ఇలాగేనా నన్నింక బ్రతకనియ్యి" అన్నాడు శంకరయ్య.

నర్సింహం సమాధానం చెప్పకుండానే, ఒక చేత్తో శంకరయ్యని లేవదీస్తూ ఇంట్లోకి తీసుకెళ్ళేడు.

"అత్తయ్యకొంట్లో బాగులేదుట కదూ ?' అంటూ సత్తెమ్మ ఉస్పహోటికి రావడం, ఆమెకప్పుడే తెలివొచ్చిందో ఏమో, అటునుంచి ఇటు ఒత్తిగిల్లుతూ నర్సింహాన్ని చూడడం ఒక్కసారి జరిగేయి. ఆమె రెండూ పాదాలూ తన శిరస్సుకి తాకించి, నర్సింహం ఇంకే సమాధానంగాని, ఇంకొకరి మాట గాని వినకుండా చెప్పడం మొదలు పెట్టాడు.

"ఈ దుఃఖాని కంతటికీకారణం నే నత్తయ్యా నేను. నువ్వు నన్ను క్షమించాలి. గతించిన సంగతులు ఇక్కడ ఏకరువుపెట్టి నిన్ను బాధించను. నాకు మామయ్యమీద శత్రుత్వం సాధించాలని లేశమాత్రంకూడ లేదు. కాని మా పేదరికాన్ని పురస్కరించుకొని, మా చెల్లెలు వివాహం దాని భవిష్యత్తు అన్నింటికీ చెడు తే దలంచుకున్నాడని తెలిసి, తనకుకూడా పెళ్ళి చేయడానికి ఆడపిల్ల ఉందన్న సంగతి కూడ మరచిపోయిన మామయ్యకు బుద్ధి రప్పించాలని ఇలా చేసేన్. నన్ను క్షమించేనని అను. ఇంకా నీకు సంతోష వార్తలు చెప్తాను" అన్నాడు నర్సింహం. అతని మాటల్లో ఉద్వేగం, అభిమానం, ఆందోళన ప్రస్ఫుటీకరించేయి.



"బలీయసీ కేవల మీశ్వరాజ్ఞా"

శంకరయ్యకి కొంచెం ధైర్యం చేజిక్కినా, పరిస్థితులను అర్థంచేసుకోలేకపోతున్నాడు. నర్సింహం ఏం చేయదలచుకున్నా, ఇంతకన్న హీన స్థితికి దిగజారనియ్యకుండా ఉంటే చాల్ననిపించింది.

"మీ సీతకి పెళ్ళికొడుకును నిర్ణయించేనత్తయ్యా" అన్నాడు నర్సింహం.

"వేళాకోళాలు ఎందుకు నాయనా ! ఈ సమయంలో" అని సత్తెమ్మ అనలేక అనలేక నీరసంగా జవాబిచ్చింది.

"హాస్యం కాదత్తయ్యా ! భగవంతుడిసాక్షిగా నీ చేతులో చెయ్యివేసి చెప్తున్నాను. సీతని నేను పెళ్ళిచేసుకుంటాను."

ఈమాటలు వింటూ శంకరయ్య నిస్తబ్ధుడయ్యాడు. సత్తెమ్మకు ఒకప్రక్క సంతోషం ఉన్నా, రామం సూర్యాల విషయం ఏమీ తెలియదే అన్న అభిప్రాయం ఇంకోప్రక్క బాధించసాగింది. ఇంతలో పాపయ్య ఆయనభార్యకూడ రావడం, అక్కడి వాతావరణాన్ని రెండుక్షణాల్లో గ్రహించుకోవడం జరిగింది. నర్సింహమే మళ్ళా చెప్పడం మొదలు పెట్టాడు.

"సూర్యం, రామం కూడ రెండురోజుల్లో వస్తారు. నువ్వేం విచారించకు." ఈ మాట వినడంతో సత్తెమ్మకు సగంజబ్బు నయమైంది. శంకరయ్య కూడా సంతోషించేడు.

"రామం, తన భార్యని పుట్టింటికి పంపించి, తాను మీ వేలువిడిచిన మేనమామగారి వూరు వెళ్ళేడు. అక్కడ పడ్డ ఇబ్బందులు అన్ని సహించుకుని, ఇప్పుడు పోస్టలు డిపార్టుమెంటులో ఉద్యోగం చేస్తున్నాడు. అందుకు రుజువు, ఇదుగో నా స్నేహితుడు రాసిన ఉత్తరం. మిగిలిన సంగతులు తాపీగా చెప్తాను. ఇంక సూర్యం. నీకూ తెలుసును కదా! సూర్యానికి కామేశ్వరిని పెళ్ళాడాలన్న కోరిక ఉన్నట్లు. శుభలేఖ అందుకున్న వెంటనే మా ఇంటికే వచ్చేడు సూర్యం. అది అబద్ధపు శుభలేఖ. నేనే సృష్టించి, పంపించేను. మీకెవ్వరికీ తెలియకుండా కామేశ్వరికి పెళ్ళిలా అయిపోతుంది. అదీకాక నా చెల్లెలు సూర్యాన్నిష్టపడిందని తెలుసుకున్న నేను ఏ త్యాగమేనా చేయాలన్న సంకల్పం చేసుకున్నాను. అంచేత నేనూ, సూర్యం కలిసి ఆలోచించుకున్నాం. నా సూచన ప్రకారంగా సూర్యం మా పెద్దనాన్నగారి ఊరువెళ్ళేడు. నాఉద్దేశం, మామయ్య చేతనే స్వయంగా కామేశ్వరిని తనకోడలుగా చేసుకోవడాని కొప్పించాలని. ఇంతలో నీకు జబ్బు చెయ్యడం మూలంగా, నేనే ముందు ఒప్పుకున్నాను సీతను పెళ్ళాడడానికి. నీకంగీకారమేనా అత్తయ్యా !" అంటూ నర్సింహం ముగించేడు.

కొన్ని క్షణాలపాటు సత్తెమ్మ ఆశ్చర్యపోయింది. శంకరయ్య అవమానంచేత తల వంచుకుని నిలబడ్డాడు. చాటుగా కొంత దూరంలో మాటలు వింటున్న సీతముఖం వికాసంతో కాంతివంతమైంది. తానూ, తన కొడుకులు, తన ఆస్తి అని అహంకారంతో విర్రవీగుతున్న శంకరయ్య పూర్తిగా ఓడింపబడి, నర్సింహంవంటి ఉదాత్తయువకుడు లేడని మనస్సులో అభినందించేడు. అవకాశం మించిపోనివ్వకుండా, సీతని కోడలుగా చేసుకోవడానికి అంగీకరించిన పాపయ్యదంపతులతో శంకరయ్యంపతులు కామేశ్వరిని కోడలినిగా చేసుకొనేటందుకు వాగ్దానాలు కావించుకున్నారు. వ్యతిరేకించినమనస్సులు, కుటుంబాలు, మనుష్యులు అందరూ, మళ్ళా స్నేహితంగా ఉన్నారు. వాళ్ళస్నేహానికి చిహ్నంగా, వాకిళ్ళలో ఫలపుష్ప సంతతికూడా వృద్ధికాజొచ్చింది. ★

ఆ పట్నవాసం మనిషి పల్లెటూరుకు వెళ్ళి శాస్త్రీయ పరిశోధనవల్ల వ్యవసాయానికి చేకూరే ప్రయోజనాలు వివరిస్తూ ఇలా అన్నాడు:

"చూడండి మరో పదేళ్ళలో మీరు, ఒక ఎకరానికి కావలసిన ఎరువు అంతా మీ చొక్కాజేబులో వేసుకు వెళ్ళగలిగే సమయం వస్తుంది."

అమాయిక పల్లెరైతు ఇలా అన్నాడు: "అవును. రెండో జేబులో ఆ ఎకరం పంటఅంతా వేసుకు వెళ్ళవచ్చు కూడా !"

జమ్మలమడక వేంకటసుబ్రహ్మణ్యం
(హైదరాబాదు)